ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267
సంపుటి : 16 సంచిక : 071 శుక్రవారం 25-09-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

విలేకరులు కావలెను
ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించండి : సెల్ : 99892 88546

# ఫామ్ హౌస్‌లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటారా..?

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ తో పాటు హరీష్ రావు, కేటీఆర్ లతో పాటు బీఆర్ఎస్ నాయకుల ఆధీనంలో ఉన్న ఫామ్ హౌస్ ల్లో ప్రభుత్వ భూములు ఉన్నట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సవాళ్లు విసిరారు. ధర్మారం మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్ వంటి బీఆర్ఎస్ నాయకుల వద్ద ప్రభుత్వ భూమి ఉన్నట్లు సాక్ష్యాధారాలతో నిరూపించి చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుంటామని మంత్రి తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల వద్ద ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిరూపిస్తే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటావా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి దళితులు అంటే చిన్న చూపు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు ధర్నా చేస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేసిన సంఘటనపై నేటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎందుకు స్పందించడం లేదని మంత్రి ప్రశ్నించారు. దళితులు ధర్నా చేసిన ప్రదేశాన్ని శుద్ధి చేయడం పై బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు కేసిఆర్ క్షమాపణ చెప్పే విధంగా ఒత్తిడి తీసుకురావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

2013 తర్వాత రాష్ట్రంలో దళితులపై జరిగిన దాడులు నమోదైన కేసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడు సమీక్ష సమావేశం నిర్వహించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలన లో రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హై లెవెల్ సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. దళితులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో ఇదే నిదర్శనం మంత్రి అన్నారు.

ధర్మారం మండలంలో పేదలకు పంపిణీ చేసిన భూములను పలువురు అక్రమంగా కొనుగోలు చేసి రికార్డులు తారుమారు చేసి అనుభవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణతో పాటు అసైన్మెంట్ భూముల ఆక్రమణ పై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి ఆర్థికంగా ఉన్న వారి వద్ద ప్రభుత్వ భూములు ఉంటే స్వాధీనం చేసుకొని మండలంలోని పేద ప్రజలకు పెంచుతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

ధర్మారం మండలంలోని సర్వే నంబర్ 676 పై సమగ్ర విచారణ చేస్తున్నామని ఈ సర్వే నంబర్ కు సంబంధించి ఓఆర్ సీ ఎప్పుడు ఇచ్చారని ఇనాం హక్కుదారులు ఎంత మంది ఉన్నారని ప్రొబిటెడ్ ల్యాండ్ ను పట్టా ల్యాండ్ గా ఎలా మార్చారని కోణాల్లో విచారణ పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. కొంత మంది సంపన్నులు ఈ భూములు దక్కించుకోవడానికి కోర్టులను ఆశ్రయిస్తున్నారని పేదల భూములు పేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ భూములు సర్వే చేయించి అర్హులైన పేదలందరికీ భూములు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు.

ధర్మారం మండలం కేంద్రంలో జక్కన్న పల్లి తో పాటు ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని లేఔట్ చేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందజేస్తామని మంత్రి తెలిపారు. పార్టీలు, కులాలకు సంబంధం లేకుండా నిజమైన పేదలకు డ్రా పద్ధతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.


రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ వివేక్ గారి చేతుల మీదుగా త్వరలోనే ఏటీసీ(ఐటీఐ) పనులు ప్రారంభిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి లో ఏటీసీ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మారం మండల సమగ్ర అభివృద్ధికి పలు ప్రణాళికలు తయారుచేసి 100% అభివృద్ధి జరిగే విధంగా ముందుకు సాగుతున్నమని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రూప్ల నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంజిత్ తోపాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# ప్రజల్లో కాంగ్రెస్‌కే కౌంట్ డౌన్ ప్రారంభమైంది..

## వేములవాడ శివునితో ఆటలు వద్దు.. ప్రజల్లోకి వస్తే వాస్తవం తెలుస్తుంది

## 34 నెలల్లో ఏం అభివృద్ధి చేశారు?

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే ఆదిని ప్రశ్నించిన చల్మెడ



**శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ**

ఒకవైపు ఎలినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా... వారికి కావాల్సిన సాగునీరు, విద్యుత్, ఎరువులు లాంటి ప్రధాన సమస్యలను గాలికి వదిలేసి ఫామ్ హౌస్ చుట్టూ తిరిగితే ఏమి వస్తుంది... రైతులు అష్ట కష్టాలు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు వాహనాల్లో విహారయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఎత్తిపోతల ద్వారా కనీసం నియోజకవర్గానికి సాగునీరు తీసుకువచ్చి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలి. మల్కపేట రిజర్వాయర్ ఇప్పటివరకు ఒక్క టీఎంసీ మాత్రమే నింపారు... మధ్యమా నీరులో 24 టీఎంసీల నీరు నిలువ ఉంది... మూడు టీఎంసీల నీటిని నింపి రైతుల మీద ఈ ప్రాంత ప్రజల మీద ప్రేమ ఉంటే సాగునీరు ఇవ్వు.

యూరియాను కూడా దొరకకుండా చేసిన దౌర్భాగ్య ప్రభుత్వం మీది.. అసలు రాజన్న సిరిసిల్ల జిల్లాను యూనిట్ గా చేసి రైతులకు యూరియా ఎలా ఇస్తారు...? వేములవాడ శత్రాజ్ పల్లె రైతుకు గంభీరావుపేట్ లో ఒక బస్తా... వీర్నపల్లిలో ఒక బస్తా... ముస్తాబాదులో ఒక బస్తా వస్తే ఎట్లా తెచ్చు కుంటారు. కనీసం రైతులను రైతు అవసరాలను గుర్తించి ఒక మండలాన్ని యూనిట్ గా చేయకుండా జిల్లాను యూనిట్ చేసి యూరియా పంపిణీ చేస్తున్న మీ దౌర్భాగ్యపు పరిపాలనే ఇందుకు నిదర్శనం...


కాంగ్రెస్ కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందన్న చల్మెడ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో కౌంట్‌డౌన్ ప్రారంభమైందని చల్మెడ అన్నారు. “34 నెలల పాలనలో వేములవాడ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించండి. మాటలతో కాదు. పనులతో సమాధానం చెప్పాలి” అని ఆయన ప్రశ్నించారు. కౌంటన్ పై ప్రజల్లోకి వెళ్లి రైతులను అడుగుదామా. వేములవాడ రాజన్న భక్తులను అడుగుదామా. విద్యార్థులను అడుగుదామా. ఎక్కడ అడుగుదాము నువ్వే స్థలం చెప్పు.! బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను విమర్శించడంపై సమయం వెచ్చించే బదులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేయాలని సూచించారు.

“సిరిసిల్ల అడ్డా.. కేటీఆర్ అడ్డా”.. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్‌కు ఉన్న రాజకీయ అనుబంధాన్ని ప్రస్తావిస్తూ చల్మెడ వ్యాఖ్యలు చేశారు. “సిరిసిల్ల అడ్డా.. కేటీఆర్..అడ్డా” అని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో కేటీఆర్ లక్ష మెజార్టీ మెజారిటీతో గెలవడం ఖాయం. నీ కళ్ళకు సిరిసిల్ల అభివృద్ధి కనిపించ డం లేదా. మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ, వ్యవసాయ కళాశాల, నర్సింగ్ కళాశాల, అపరిల్ పార్క్, చెప్పుకుంటా పోతే వందలు ఉన్నాయి.

# నూతన రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిని అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ లో గురువారం రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ ను శాలువతో సత్కరించి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మరియు సర్పంచులు రంగు సత్యనారాయణ. గుమ్మడి శ్రీనివాస్. బంగారు కళ్యాణి -మహేష్. బొంగాని సదయ్య గౌడ్. ఆదివారాల స్వామి దేవస్థానం చైర్మన్ ముస్త్యల దామోదర్. మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు . రామగిరి మండల అధ్యక్షులు కోరకప్పుల తులసిరామ్ గౌడ్. సింగల్ విండో చైర్మన్ ఎనగంటి భాస్కర్ రావు. యూత్ కాంగ్రెస్ కమాన్పూర్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్. మండలం ఉప సర్పంచులు ఓడ్నాల శ్రీనివాస్. గడ్డం రాజ మహేందర్. చొప్పర్ శేఖర్. మహమ్మద్ రఫీక్ సోహెల్. జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్.రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం పొట్యాల గ్రామ సర్పంచ్ జాడి లోకేష్. జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క రాజ్ కుమార్ యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు గార్ల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆరెల్లి కిరణ్ మాట్లాడుతూ... మనందరి ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు ఆశీస్సులతో కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నూతన బాధ్యతను స్వీకరించిన సందర్భంగా శాలువాలతో సత్కరించి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి, మీ ప్రేమానురాగాలు, దీవెనలు ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరడం జరిగింది. ఆరెల్లి కిరణ్ గౌడ్ గారికి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఈ నూతన బాధ్యతలు స్వీకరించడంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కార్మిక పక్షపాతి వినయ్ భాస్కర్‌పై దాడికి పాల్పడడం దారుణం..

## మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట అధ్యక్షులు. ఇసంపల్లి సంజీవ

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌పై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ పోలీసులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగు లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.దాస్యం వినయ్ భాస్కర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల నివేదికతో పాటు మెడికో-లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకుని, చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని సంజీవ కోరారు. ఘటనకు సంబంధిం చిన పూర్తి వివరాలను సేకరించి, ప్రత్యక్ష సాక్షులు, అందుబాటులో ఉన్న వీడియోలు, ఇతర ఆధారా లను పరిశీలించి బాధ్యులను గుర్తించాలని ఆయన సూచిం చారు. ఈ విషయంపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా స్పం దించి, సంబంధిత పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈసంపల్లి సంజీవ కోరారు. ప్రజాప్రతిని ధులపై దాడులు జరిగాయనే ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా, ఫిర్యాదులు మరియు వైద్య నివేదికల ఆధారంగా చట్ట పరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు ప్రజలు, ఉద్యమ కారులు, విద్యార్థులు, ఉద్యో గులు, ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. అవే కాకుండా ముఖ్యంగా ప్రణయ భాస్కర్ నుండి 30 ఏళ్ల పాటు సుదీర్ఘంగా అనేక కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షునిగా ఉంటూ వారి కష్టసుఖాలలో అనేక రకాలుగా పాలుపంచు కొని ఆదర్శ నాయకుడు వినయ్ భాస్కర్ అని గుర్తు చేశారు కార్మిక రంగంతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేశారుమానవ సంబంధాలతో కూడిన పాలనతో ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధ పాలన, శాంతియుత వాతావరణం తెలంగాణ సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాంటి రాష్ట్రంలో ప్రజాప్ర తినిధులపై దాడులు జరిగాయని ఆరోపణలు రావడం,



శారీరకంగా ఇబ్బందులకు గురిచేశారనే ఫిర్యాదులు రావడం ఆందోళనకర అంశమని అన్నారు. వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అసలు ఏం జరిగిందనే విషయాన్ని స్పష్టంగా నిర్ధారించాలని ఆయన కోరారు. ఎవరి ప్రమేయం ఉన్నా, విచారణలో ఆధారాలు బయటపడితే వారికి వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ ఘటనపై ఎలాంటి రాజకీ య ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలని, బాధితుడి వాంగ్మూలం, వైద్య నివేదిక, మెడికో-లీగల్ నివేదికతో పాటు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని సంజీవ ప్రభుత్వాన్ని కోరారు. పోలీస్ కమిషనర్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికొండ బాబు, హనుమ కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జిలకర స్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి మామిడాల వెంకటే శ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి కుమార్ గుండా రమేష్ పసునూరి బాబు నాయకులు భానోతు శంకర్ నాయక్, కందికొండ చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం

## సెప్టెంబర్ 25... ఎస్పీ బాలు వర్ధంతి

# జిల్లాను బాల్య వివాహ రహిత మరియు పోక్సో కేసుల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం : అదనపు కలెక్టర్ రాజా గౌడ్



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాక్ రిపోర్టర్ జగిత్యాల**

గురువారం నాడు జిల్లా సంక్షేమ శాఖ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగాల ఆధ్వర్యంలో, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్ ఆద్వర్యంలో గౌరవ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధన మరియు పోక్సో కేసుల నివారణకై జిల్లా స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక సమావేశం జరిగింది.

గౌరవ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గారి ఆదేశానుసారం, మిషన్ వాత్సల్య కింద 2026-27 సంవత్సరానికి గాను బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 మరియు పోక్సో చట్టం-2012 ను పటిష్టంగా అమలు చేయడానికి ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించారు. ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రతి మండలంలో మరియు అన్ని గ్రామాలలో నెలవారీ ప్రాతిపదికన పకడ్బందీగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

అన్ని జిల్లా స్థాయి అధికారుల మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో (విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు మరియు ఆరోగ్య శాఖలు) కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమష్టి కృషితో జిల్లాను పూర్తిగా “బాల్య వివాహ రహిత జిల్లాగా” మరియు “పోక్సో కేసులు లేని జిల్లాగా” అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. “బాల్య వివాహం - బతుకు ఆగం” పేరుతో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించడం, గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపడం వంటివి ఈ కార్యాచరణ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలు.

ఈ కార్యక్రమానికి జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి , జిల్లా ఆరోగ్య శాఖా అధికారి డా. సుజాత,లు వేరలక్ష్మి, జయ ప్రద, వాణిశ్రీ మరియు పద్మ, డీసీపీఓ సురేష్, విద్యాశాఖ కో ఆర్డినటర్ మహేష్ మరియు అలాగే జిల్లా సంక్షేమ సమితి సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత విభాగం, సఖి విభాగం, భరోసా కేంద్ర అధికారులు మరియు ఎన్జీవో ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం

## సెప్టెంబర్ 25... ఎస్పీ బాలు వర్ధంతి



తెలుగు నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, తెలుగువారు అభిమానముగా బాలు అని పిలుచుకునే శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం దశాబ్దాల పాటు సినీ సంగీత సామ్రాట్టుగా నిలిచారు. పద్మశ్రీ డాక్టర్. ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం (శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం) 1946 జూన్ 4 న నాటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని కోనేటమ్మపేట గ్రామంలో (ప్రస్తుతము ఈ గ్రామం తమిళ నాడు రాష్ట్రములో ఉన్నది) జన్మించారు. ఒక సాంప్రదాయ శైవ బ్రాహ్మణ కుటుంబములో, ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు కల పెద్ద కుటుంబములో బాల సుబ్రహ్మణ్యం రెండవ కుమారుడుగా పుట్టారు. ఆయన తండ్రి సాంబమూర్తి పేరొందిన హరికథా పండితులు. బాల్యము నుండే బాలుకు పాటలు పాడటము ఒక హాబీగా ఉండేది. బాల్యం నుంచే బాలుకు సంగీతంపై ఇష్టం ఏర్పడింది. హార్మోనియం, పిల్లనగ్రోవి వంటి వాద్యాలు వాయించేవారు. తండ్రి వాయిస్తున్నప్పుడు చూసి తను నేర్చుకునేవారు. తండ్రి కోరిక మేరకు ఇంజనీరు కావాలనే ఆశయముతో మద్రాసులో ఏఎంఐఈ కోర్సులో చేరారు. ఆ కాలము లోనే వివిధ పాటల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకొన్నారు బాలు.

1964లో మద్రాస్ తెలుగు కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన పోటీలో బాలు ప్రథమ బహుమతి గెలుచు కున్నారు. ఇది ఆయన జీవితంలో టర్నింగ్ పాయింట్ అయింది. ఎ.ఎం.ఐ.ఇ చదువు పూర్తి కాకుండానే బాలసుబ్రహ్మణ్యం చలనచిత్ర రంగ ప్రవేశం చేసారు. సంగీత దర్శకుడు ఎస్పీ కోదండపాణి ఆయనకు అవకాశం ఇచ్చారు. 1966లో నటుడు, నిర్మాత అయిన పద్మనాభం నిర్మించిన ఎస్.పి.కోదండపాణి సంగీత దర్శకత్వం వహించిన, శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకునిగా చలన చిత్ర గాయక జీవితం ప్రారంభించారు. ఈ చిత్రానికి తనకు సినీ గాయకుడిగా జీవితాన్ని ప్రసాదించిన కోదండ పాణిపై భక్తితో, అభిమానంతో తాను నిర్మించిన ఆడియో ల్యాబ్ కు "కోదండపాణి ఆడియో ల్యాబ్స్" అని ఆయన పేరే పెట్టుకున్నారు బాలు. తరువాత తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల నుంచి ఆయనకు ఆఫర్లు వచ్చాయి. సినిమాలో పాటలు పాడే ముందు బాలు.. మ్యూజిక్ బ్యాండ్‌కు లీడర్‌గా ఉండేవారు. బ్యాండ్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా గిటార్ వాయించేవారు. పాటలోనే మాటలని, గళంలో అభినయ ముద్రలని నింపి తెలుగుదనం ఒలికించగల విలక్షణత బాలు ప్రత్యేకత. గళం విప్పినా... స్వరం కూర్చినా... ఆ పాటలోని కవి భావాన్ని సూటిగా ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్ళగలిగే సత్తా బాలు గళానికి ఉంది. గురు ముఖంగా శాస్త్రీయ సంగీతం ప్రత్యేకంగా నేర్చుకొన్న నేపథ్యం లేకపోయినా, స్వర రచయిత ఇచ్చిన బాణీని శృతి పక్వంగా, లయ బద్ధంగా గానం చేయగలిగిన సహజ సిద్ధమైన ప్రతిభ బాలూకు రాణింపు తెచ్చింది. తరాలు మారినా ఎందరో నటులకు వారి హావ భావలకు, నటనా శైలులకు అనుగుణంగా ఆయన పాటలు పాడి ప్రాణం పోశారు.

అందుకే అమర గాయకుడు ఘంటసాల తరువాత తెలుగు సినీ పాటకు సిసలయిన వారసుడిగా నిలిచారు. పదాల మాదుర్యాన్ని గమనించి ఆయన చేసే ఉచ్చారణ, పాటను పండిత పామరులకి చేరువ చేసింది. శంకరాభరణం, సాగర సంగమం లాంటి తెలుగు చిత్రాలే కాకుండా "ఏక్ దుజే కేలియే," లాంటి హిందీ చిత్రాలకు అతను పాడిన పాటలు దేశమంతా ఉర్రూత లూగించాయి. 40 ఏళ్ళ సినీ ప్రస్తానంలో 40 వేల పాటలు 11 భాషలలో పాడి, 40 సినిమాలకి సంగీత దర్శకత్వం వహించి ప్రపంచం లోనే ఒక అరుదయిన రికార్డు సృష్టించారు. తెలుగు, తమిళమే కాకుండా కన్నడంలో కూడా అతను పాడిన పాటలకి జాతీయ పురస్కారాలు లభించాయి. 2001 పద్మశ్రీ భారత ప్రభుత్వం తరపున, 1999 డాక్టరేట్ శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, 2011 పద్మభూషణ్, 2016 శత వసంత భారతీయ చలనచిత్ర మూర్తిమత్వ పురస్కారం తదితరాలను ఆయన అందుకున్నారు. గాయకుడి గానే కాకుండా గాత్రదాన కళాకారుడిగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా ఆయా విభాగాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారాన్ని 29 సార్లు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి గాన గంధర్వుడు. 2016 నవంబరులో గోవాలో జరిగిన 47 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ఆయనకు శత వసంత భారతీయ చలనచిత్ర మూర్తిమత్వ పురస్కారాన్ని (సెంటినరీ అవార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2016) ప్రదానం చేసారు.

బాలు...1981 – తమిళనాడు ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు గౌరవ డాక్టరేట్ తెలుగు విశ్వ విద్యాలయం1999; కర్నాటక ప్రభుత్వం కర్నాటక రాష్ట్ర అవార్డు – 2008; సత్యబామా విశ్వ విద్యాలయం, చెన్నై డాక్టరేట్ – 2009; ఆంధ్ర విశ్వ విద్యాలయం కళా ప్రపూర్ణ – 2009; గౌరవ డాక్టరేట్ జెఎన్‌టియు అనంతపురం – 2010; ఘంటసాల పురస్కార్ ఘంటసాల కుటుంబం కళా ప్రదర్శిని, చెన్నై – 2017; గౌరవ డాక్టరేట్ ది ఇంటర్నేషనల్ తమిళ విశ్వ విద్యాలయం, యునైటెడ్ స్టేట్స్ – 2017 తదితర అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. నటుడిగా బాల సుబ్రహ్మణ్యం అనేక సినిమాల్లో నటించాడు. ఈటీవీలో "పాడుతా తీయగా" అనే కార్యక్రమంతో బాల సుబ్రహ్మణ్యం బుల్లితెర ప్రవేశం చేసారు. అనేక మంది కొత్త గాయనీ గాయకులను ఈ కార్యక్రమం ద్వారా పరిచయం చేసారు. 1996 లో మొదలైన ఆ కార్యక్రమం 2020 లో ఇంకా కొన సాగుతూనే ఉంది. ఘంటసాల గానం చేయ వలసిన పాటలకు ట్రాక్ పాడే సందర్భముగా ఇద్దరు అమ్మాయిలు చిత్రంలో "నా హృదయపు కోవెలలో, ఈ బంగారు లోగిలిలో, ఆనందం నిండాలి, అనురాగం పండాలి" అనే దాశరధి గీతాన్ని ( మహదేవన్ సంగీతం) అక్కినేని కోసం పాడిన పాటనూ, అలాగే దీక్ష సినిమాలో నారాయణ రెడ్డి రాసిన పెండ్యాల స్వర రచనలో వచ్చిన "మెరిసే మేఘ మాలిక, ఉరుములు చాలు చాలిక" అనే ఎన్టీఆర్ కోసం పాడిన పాటనూ ఘంటసాల విని బాలు చేత రికార్డు చేయించిన పాటలనే సినిమాలో ఉంచాలని తాను కొత్తగా పాడాల్సిన పని లేదని అన్నారంటే బాల సుబ్రహ్మణ్యం ప్రతిభ చెప్పకనే చెబుతోంది.

శాస్త్రీయ సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, బాలును ఉద్దేశించి "మేము సినిమాలో పాట పాడాలంటే ఓ రోజంతా రిహార్సల్ చేసి పాడతాము. అలాంటిది బాలు వచ్చి రాగానే ఒక సారి విని వెంటనే సంగీత కారుడు చెక్కిన దానికి తనవైన సొబగులు అద్ది మరింత రంజకంగా గంట లోపులో పాట రికార్డు చేసేస్తాడు, వాడి ప్రతిభను నేనెలా చెప్పేది" అంటూ చేసిన వ్యాఖ్యానికి మించిన కితాబు ఏముంటుంది. బాల సుబ్రహ్మణ్యం దక్షిణ భారత భాషలలో మరియు హిందీలో ఐదు దశాబ్దాలుగా తరాల నటీనటుల కోసం – ఎన్టీఆర్, అక్కినేని, కృష్ణ, శోభన్ బాబు, ఎంజిఆర్, శివాజీ గణేషన్, జెమిని గణేశన్ నుండి ప్రస్తుత తారల వరకు అత్యధిక పాటలు పాడిన గాయకునిగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కు ఎక్కిన బాలు భార్య సావిత్రి కాగా, పాటతో పెనవేసుకున్న బంధం, అనుబంధం మరిచి పోకుండా పిల్లలకు చరణ్, పల్లవి పేర్లు పెట్టు కున్నారు. గత సంవత్సరం కరోనా కారణంగా చెన్నైలో ఎంజీఎం ఆసుపత్రిలో 2020 ఆగస్టు 5న చేరి, నిష్క్రియాత్మక ఫిజియోథెరపీ, వెంటి లేటర్, చివరకు ఎక్మో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 25న శుక్రవారం మధ్యాహ్నం అంతిమ శ్వాస వదిలారు.

**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

# పోతారం నడి గ్రామములో వర్షం కురిస్తే చెరువుల మారిపోయే రోడ్డు

**టి.సత్యన్నారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**



మంథని ముత్తారం మండలం; పోతారం గ్రామంలో గురువారం ఉట్ల శ్రీను మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు మాట్లాడుతూ ఊరు మధ్యలో మెయిన్ రోడ్డు ఊరికి పోవాలన్నా గుడికి పోవాలన్నా బడికి పోవాలన్నా ఇదే మెయిన్ రోడ్డు. కానీ ఏమాత్రం వర్షం కురిస్తే చాలు చెరువుల మారిపోతుంది ఎందుకు డ్రైనేజీ ప్రాబ్లం మోరీలు నాళాలు చక్కగా లేక రోడ్డుపైకి చేరుకొని పెద్ద గుంటల తయారవుతుంది దీనివలన చదువుకునే విద్యార్థులు ప్రజలకు అందరికీ ఇబ్బంది కలుగుతుంది ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది కనుక వెంటనే సంబంధించిన అధికారులు ఈ సమస్యపై చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# కబడ్డీ క్రీడాకారిణులకు మున్నూరు కాపు పరపతి సంఘం అండ



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

క్రీడాకారిణుల అభివృద్ధికి మున్నూరు కాపు పరపతి సంఘం అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వరంగల్ జిల్లా కబడ్డీ క్రీడాకారిణులకు వసతి సౌకర్యం కల్పిస్తూ, సీసీ కెమెరాల పర్యవేక్షణలో భద్రతను అందిస్తున్న సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.మున్నూరు కాపు పరపతి సంఘం వసతి గృహంలో ఉంటూ శిక్షణ పొందిన క్రీడాకారిణులు గత ఏడాది రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తృతీయ స్థానం సాధించారని తెలిపారు. ఈ విజయానికి సంఘం అందించిన వసతి, సహకారం, ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. క్రీడాకారుల పట్ల సంఘం చూపుతున్న ఆదరణ,బాధ్యతాభావాన్ని ఎన్నటికీ మరువలేమన్నారు.

ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు వేములవాడలో జరగనున్న 35వ సబ్‌జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే వరంగల్ జిల్లా జట్టుకు వారం రోజుల పాటు వసతి సౌకర్యం కల్పించాలని మున్నూరు కాపు పరపతి సంఘం నిర్వాహకులను కోరారు. అదేవిధంగా అక్టోబర్‌లో నిర్వహించనున్న జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరయ్యే వరంగల్ జిల్లా కబడ్డీ జట్టుకు కూడా వసతి సౌకర్యం కల్పించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారిణులకు వసతి కల్పించడంతో పాటు వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం సహకరిస్తున్న మున్నూరు కాపు పరపతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే బండి చిన్న కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ , అధ్యక్షులు బండి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు బొల్లం ప్రతాప్, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యాం, సహాయ కార్యదర్శి ఆవుల సుధాకర్, కోశాధికారి బండి వీరన్న, సహాయ కోశాధికారి కొమ్మినేని రాజేందర్, ఆర్గనైజర్స్ బండి మోహన్, మొగిలి శెట్టి సంజీవరావు, ముఖ్య సలహాదారులు మాజీ కార్పొరేటర్ పల్లం రవి, తోట సారయ్య, ఓగిలిశెట్టి అనిల్, కస్తూరి నాగరాజ్, కార్యవర్గ సభ్యులు తోట సుధాకర్, ఆవుల శ్రీనివాస్, పల్లం సురేష్, కోల చంద్ర మౌళి, తోట సురేష్, గజ్జల ఉపేందర్, లక్కాకుల రాజు, పల్లంరాజులకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ క్రీడాకారుల అభివృద్ధికి ఇదే విధమైన సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## కాల్వశ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేష్



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల విద్యా సౌకర్యాలున్నాయని అలాగే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ కోరారు. గురువారం ఆయన ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వం అందజేసిన ఉచిత బెల్టులను ఆయన ఉపాధ్యాయులతో కలిసి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విశేష బోధనానుభవం కలిగిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చదువులో పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నారన్నారు. పాఠశాల పిల్లలు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను ఇతరులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులు, అంకిత భావంతో పని చేస్తున్న టీచర్లు ఉన్నారని, గ్రామ ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు వారి సేవలను వినియోగించుకోవాలని వెంకటేష్ కోరారు. అనంతరం ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ ను శాలువాతో ఘనంగాసన్మానించారు. విద్యారంగంలో వెంకటేష్ చేస్తున్న విశేష సేవలను ఈర్ల సమ్మయ్య కొనియాడారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ చక్కటి పరిపాలనాదక్షుడని, అలాగే మంచి సబ్జెక్టు టీచర్ ఆయన మున్ముందు మరెన్నో అవార్డులు పొందాలని ఈర్ల సమ్మయ్య ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామని, పాఠశాల పిల్లలకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే ఆరూరి.. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటన విజయవంతం..






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాంగ్రెస్ కరెంటు కుట్రలను బయటపెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటన విజయవం తం.పోలీసుల భారీ గేట్లను దూసుకుంటూ వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు.కాంగ్రెస్ అంటేనే కరెంటు కష్టాలు.. కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి..లి

కాంగ్రెస్ ఎక్కడ ఉంటే.. అక్కడ కరెంట్ ఉండదు..కాంగ్రెస్ కావాలా? కరెంట్ కావాలా? అని మేము ముందే చెప్పాం. మేం చెప్పిందే ఇప్పుడు యథాతథంగా జరుగు తుంది.కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చాం. ఇప్పుడు కరెంట్ కోతలతో రాష్ట్రం మొత్తం అల్లాడిపో తోంది..కాంగ్రెస్ చేసిన బొగ్గు స్కామ్ వల్లే నేడు రాష్ట్రం లో బొగ్గు దొరకక కరెంటు కష్టాలు మొదల య్యాయి..జెన్కోకు థర్డ్ గ్రేడ్ నాసిరకం బొగ్గును సరఫరా చేయడం వల్ల రాష్టానికి ఏకంగా రూ. 2,900 కోట్ల నష్టం వాటిల్లింది. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చెల్పూర్, జయశంకర్ భూపాలపల్లిలో గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ను వర్ధన్నపేట నియో జకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పరిశీలించారు.

ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే లు వెంకటరమణారెడ్డి, తాటి కొండ రాజయ్య మరియు ముఖ్య నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



# టైం మిషన్ తో వినాయకుని నిమజ్జనం

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా మంథని రావుల చెరువు కట్ట విశ్వబ్రాహ్మణ వీధి గురువారం నిమజ్జనం సందర్భంగా గణనాథుడు ఆదిత్య 369 సినిమాలో మాదిరిగా టైం మిషన్ పెద్ద ఎత్తున అలంకరణ చేసి శోభ యాత్రకు సిద్ధంగా ఉంది

# పుష్కరాలకు ముందే పనులు పూర్తి..

## 2027 ఫిబ్రవరి 29 లోపు కోటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు.. పుష్కర ఘాట్లు కోటేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్..



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో పుష్కరాల పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

పుష్కర పనుల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.117 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి పర్యటన సందర్భంగా సుమారు రూ 80 కోట్ల నిధులు కేటాయించాలని కోరగా రూ. 81 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాల ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించిందని పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ.16.13 కోట్లతో నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. శంకుస్థాపన చేసిన ఈ పనులు 2027 ఫిబ్రవరి 29 లో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

గోదావరి పుష్కరాలు నాటికి అన్ని పనులు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వం తల్లిదండ్రులు, వయోవృద్ధులు, దివ్యాంగుల వారోత్సవాల పోస్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు.



### శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయా..?

# అయితే రోజూ వీటిని తినండి..!




ప్రస్తుత తరుణంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకుపోవడం కారణంగా గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి చనిపోతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయని తెలియడం లేదు. దీంతో ముప్పు ఏర్పడుతోంది. కనుక ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా కనీసం ఏడాదికి ఒకసారి అయినా సరే లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకుని కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉందీ లేనిదీ సులభంగా గుర్తించవచ్చని, కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చని, దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని చెబుతున్నారు. అయితే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఓట్స్..: కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. కనుక ఓట్స్‌ను తిన్నప్పుడు ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌కు అతుక్కుపోతుంది. అనంతరం వ్యర్థం రూపంలో బయటకు వస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఓట్స్‌ను కొందరు రోజూ ఉదయం పాలతో కలిపి తింటారు. లేదా ఓట్‌మీల్, ఉప్మా లాగా ఓట్స్‌ను తయారు చేసి తినవచ్చు. ఓట్స్ లాగే బార్లీ గింజలు కూడా మేలు చేస్తాయి. వీటిల్లోనూ బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బార్లీ గింజలను ఉడకబెట్టి తినవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ తాగవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలను తినడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక రోజూ వీటిని గుప్పెడు మోతాదులో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది.

చేపలు..: చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు, గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. తరచూ చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. శనగలు, పప్పు దినుసులు, కిడ్నీ బీన్స్ వంటి వాటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తింటే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ పప్పు దినుసులను రోజూ కూరల్లో వేసి తినవచ్చు. లేదా నేరుగా ఉడకబెట్టి తినవచ్చు.

పండ్లు..: అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లు, బెర్రీలు, సిట్రస్ జాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బెండకాయలు, వంకాయలు వంటి కూరగాయలు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని కూడా తరచూ తినాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.



## ఈ ఆసనాలతో.. ఒత్తిడి దూరం

ఆధునిక మానవుడు తన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను భాగం చేసుకుని వాటినుంచి బయటపడేందుకు నిత్యం సతమతమవుతున్నాడు. ఔషధాలతో కుస్తీ పట్టకుండాయోగాసనాలు సాధన చేస్తే.. ఒత్తిడి నుంచి కొంతవరకైనా బయటపడొచ్చు. తేలికైన ఈ మూడు ఆసనాలు రెగ్యులర్‌గాప్రాక్టీస్ చేయడం వల్ల ఒత్తిడిదూరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఉదయం ఓపది నిమిషాల పాటుఈ ఆసనాలు వేయడం అలవాటుగా చేసుకుంటే మంచిదని చెబుతున్నారు.

బాలాసనం: వెన్నెముక, నడుము, పాదాలు బలం పెంచుకోవడానికి బాలాసనం ఉపయోగపడుతుంది. ఈ ఆసనంలో మూడు నుంచి ఐదు నిమిషాల పాటు స్థిరంగా ఉండటం వల్ల ఒత్తిడి దూరమవుతుం ది. ముందుగా మోకాళ్లపై వజ్రాసనంలో కూర్చోవాలి. నడుమును పైకి ఎత్తకుండా శరీరాన్ని చిత్రంలో చూపించిన విధంగా ముందుకు వంచాలి. తలను నేలకు ఆనించి, చేతులను వెనక్కి చాపి పాదాలను అందుకోవాలి. ఈ భంగిమలో శ్వాసక్రియ నిదానంగా కొనసాగించాలి. ఇలా చేయడం వల్ల మనసుకు ప్రశాంతత చేకూరుతుంది.

విపరీత కరణి:చిత్రంలో చూపించిన విధంగా కాళ్లను, నడుమును పైకెత్తాలి. ఇలా సాధ్యం కాకపోతే.. ఒక గోడ సాయంతో కూడా ఈ ఆసనం వేయవచ్చు. ఈ ఆసనంలో మూడు నిమిషాలపాటు ఉండి క్రమపద్ధతిలో శ్వాస తీసుకుంటే.. రక్త ప్రసరణ మెరుగవుతుంది. నాడీవ్యవస్థ మీద ఒత్తిడి తగ్గుతుంది. మనసు రీఫ్రెష్ అవుతుంది.

పశ్చిమోత్తాసనం:కాళ్లను ముందుకు చాపి.. చిత్రంలో చూపించిన విధంగా.. వంగి చేతులతో పాదాలను అందుకోవాలి. ఈ ఆసనం వల్ల అంతర్గత ఆలోచనలకు కళ్లెం పడుతుంది. మనసు రిలీఫ్ అవుతుంది. వెన్నెముక, భుజాలు, మెడ నొప్పులు తగ్గుముఖం పడతాయి.



## అసలు చేపలను తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

### వారంలో ఎంత మోతాదులో తినాలి..?


మాంసాహారం తినేవారు చాలా మందికి చేపలు అంటే ఇష్టమే. చేపలను తినేవారు సీఫుడ్ ప్రియులు ప్రత్యేకంగా ఉంటారు. చేపలతో ఎలాంటి వంటకాలు చేసినా సరే లాగించేస్తారు. అయితే ఆరోగ్యకరమైన మాంసాహారం ఏది.. అని అడిగితే అందులో చేపలు కచ్చితంగా ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ చేపలను తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సైతం చెబుతుంటారు. అయితే చేపలను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి, వారంలో చేపలను ఎన్ని సార్లు తినవచ్చు. ఎంత మోతాదులో తినాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది నాన్ వెజ్ ప్రియులు తింటున్న ఆహారాల్లో చేపలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లతోపాటు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక చేపలను తరచూ తింటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

గుండె, మెదడు ఆరోగ్యానికి..: చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా సముద్రపు లేదా మంచినీటి చేపల్లో ఇవి ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించేందుకు సహాయం చేస్తాయి. రక్తంలో అధికంగా ఉండే ట్రై గ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చేపల్లో ఉండే డీహెచ్‌ఏ మెదడు, కంటి రెటీనా కణాలను రక్షిస్తుంది. మెదడు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీని వల్ల వయస్సు మీద పడుతున్నప్పటికీ మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

విటమిన్ డి కోసం..: చేపల్లో హై క్వాలిటీ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 ముఖ్యమైన అమైనో యాసిడ్లు చేపల ద్వారా మనకు లభిస్తాయి. ఇవి కండరాల మరమ్మత్తుకు సహాయపడతాయి. కణజాలం వృద్ధి చెందేలా చేస్తాయి. శరీరంలో పలు జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఎంతో మేలు జరుగుతుంది. చేపలను తినడం వల్ల విటమిన్ డి మనకు సహజసిద్ధంగా లభిస్తుంది. సాధారణంగా మనకు విటమిన్ డి సూర్యరశ్మి ద్వారా లభిస్తుంది. కానీ విటమిన్ డి లోపం ఉన్నవారు చేపలను తింటుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ఎంత తినాలి..?: చేపలను తింటే విటమిన్ బి12 కూడా సహజసిద్ధంగా లభిస్తుంది. చాలా మందికి విటమిన్ బి12 లోపం ఉంటుంది. అలాంటి వారు చేపలను తింటుంటే మేలు జరుగుతుంది. విటమిన్ బి12 వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెడ, భుజాల నొప్పులు, కండరాల నొప్పులు తగ్గిపోతాయి. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. చేపల్లో అయోడిన్ అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. చేపలను తినడం వల్ల సెలీనియం అధికంగా లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చేపల్లో ఉండే డీహెచ్‌ఏ కంటి ఆరోగ్యానికి సహాయం చేస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. చేపలు ఆరోగ్యకరమే అయినప్పటికీ మోతాదులోనే తినాలి. వారంలో కనీసం 100 నుంచి 200 గ్రాముల మేర చేపలను తినవచ్చని అమెరికా ఎఫ్‌డీఏ సూచిస్తోంది. ఇలా చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## పూల వర్షం కురవాలంటే..



పెరటి తోటల్లో ఆకు కూరలు, కూరగాయలతోపాటు ఎక్కువగా కనిపించేవి పూల మొక్కలే! అందులోనూ గులాబీలను చాలామంది ఇష్టంగా పెంచుకుంటారు. ఇవి ఇంటికి కొత్త అందాన్ని ఇవ్వడంతోపాటు ఆడవాళ్లకూ అనేక రకాలుగా ఉపయోగపడతాయి. అయితే, సరైన నిర్వహణ లేకపోతే.. ఆకులే తప్ప గులాబీలు కనిపించవు. అలా కాకుండా, చెట్టు మొత్తం విరగబూయాలంటే.. కొన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.మొక్క అడుగుభాగంలోని కొమ్మలను క్రమపద్ధతిలో ఉంచితే.. గులాబీలు విరివిగా పూస్తాయి. నాటిన వెంటనే పూల కోసం చూడకుండా.. పక్క కొమ్మలు ఎక్కువ వచ్చేలా అనువైన పరిస్థితులు కల్పించాలి.

గులాబీల్లో కొమ్మ వంచడం అనేది అతి ముఖ్యమైనది. దీని వల్ల కింది భాగంలోని శాఖీయ మొగ్గకు పోషకాలు ఎక్కువగా అంది.. పొడవైన కాడలతో పూలు వస్తాయి. మూడు నెలల వయసున్న మొక్కల్లో బెండింగ్ చేయడం వల్ల వాటి ఉత్పాదక శక్తి పెరుగుతుంది.

కత్తిరింపులతో కాండం, కాడ అడుగు భాగం దృఢంగా మారుతుంది. మొక్క ఎత్తుగా పెరుగుతుంది. ఇందుకోసం బలహీనంగా ఉన్న కాడలను గుర్తించి.. వాటిని కత్తిరించేయాలి. దీనివల్ల కాండం మరింత దృఢంగా తయారవుతుంది. పువ్వులను కోసేటప్పుడు.. ఒకటి/రెండు ఆకులు మాత్రమే ఉంచి, మిగతా కాడ భాగం పువ్వుసహా కత్తిరించాలి. దీనివల్ల కాడ మీద నిద్రాణ స్థితిలో ఉన్న మొగ్గలు కొత్త కొమ్మలుగా ఏర్పడి పూల దిగుబడి పెరుగుతుంది.

## అయినా.. పాలు పట్టొచ్చు!

బిడ్డకు తల్లిపాలను మించిన పౌష్టికాహారం లేదన్న సంగతి తెలిసిందే. అయితే, మారుతున్న జీవనశైలితో చాలామంది చిన్నవయసులోనే 'డయాబెటిక్' బారిన పడుతున్నారు. ఇలాంటి షుగర్ బాధితులు.. పిల్లలకు పాలు పట్టొచ్చా? అని చాలామంది అనుమాన పడుతుంటారు. ఈ విషయంలో.. వైద్య నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. టైప్-1, టైప్-2, ప్రెగ్నెన్సీ డయాబెటిక్ బాధితులు పిల్లలకు పాలు ఇవ్వొచ్చని 'అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్' స్పష్టం చేస్తున్నది. దీనివల్ల బిడ్డతోపాటు తల్లికీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నది. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల%ా% డయాబెటిక్ తల్లుల శరీరంలో ఉత్పత్తయ్యే ఇన్సులిన్ బాగా పనిచేస్తుందట. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కూడా నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. ఇక ప్రెగ్నెన్సీ డయాబెటిక్ (గర్భధారణ సమయంలోనే వచ్చే మధుమేహం) ఉన్న మహిళలు.. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తరువాతి దశలో టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం 15-30% తగ్గుతుందని అంటున్నారు. టైప్-1 డయాబెటిస్ ఉన్న మహిళలు పాలు పట్టడం వల్ల.. ఇన్సులిన్ అవసరాలు 25-50% తగ్గుతాయట. ఎందుకంటే, వారిలో పాల ఉత్పత్తి కోసం రక్తంలోని గ్లూకోజ్ అవసరం పడుతుంది. అదేవిధంగా, టైప్-2 డయాబెటిస్ ఉన్న తల్లుల్లోనూ బ్రెస్ట్ ఫీడింగ్ ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో ఉంటాయని అంటున్నారు. అదే సమయంలో.. డయాబెటిస్ నియంత్రణ కోసం జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే.. ప్రసవానంతరం చాలామందిలో ఒత్తిడి అధికం అవుతుంది. పాలు ఇస్తున్నప్పుడు రోజువారీ కేలరీల అవసరం పెరుగుతుంది. కాబట్టి, అందుకు తగ్గట్టుగా, తల్లిగా కొత్త జీవితానికి సరిపోయేలా ఆరోగ్యకరమైన అలవాట్లను ప్లాన్ చేసుకోవాలని



చెబుతున్నారు. భోజనంలో లీన్ ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. అధిక ఫైబర్ ఉండే తృణధాన్యాలు, చిక్కుళ్లు, కూరగాయలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ భోజనం దాటవేయవద్దు. ఎందుకంటే ఇది ఇన్సులిన్ స్థాయులను ప్రభావితం చేస్తుంది. దీన్ని నివారించడానికి స్నాక్స్‌లో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి.శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండేందుకు.. రోజూ 3-4 లీటర్ల నీళ్లు తాగాలి. ఈ అలవాటు పాల ఉత్పత్తితోపాటు రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు సహాయపడుతుంది. వైద్యుల సలహా మేరకు తేలికపాటి వ్యాయామాలు చేయాలి. దీనివల్ల మానసిక స్థితి కూడా మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. నిద్రలేమి కూడా ఒత్తిడితోపాటు రక్తంలో గ్లూకోజ్ స్థాయులను పెంచుతుంది. కాబట్టి, కంటి నిండా నిద్రపోవాలి.

## అరటి పువ్వుతో ఆరోగ్యం!

భారతీయులు ఇష్టంగా తినే పండ్లలో అరటి ముందుంటుంది. రుచితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, పండు మాత్రమే కాకుండా.. అరటి పువ్వు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధికంగా లభించే ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం, పొటాషియం, భాస్వరం.. అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని అంటున్నారు.

మహిళల ఆరోగ్య సమస్యలను నియంత్రించడంలో అరటి పువ్వు అద్భుతంగా పనిచేస్తుంది. రుతు చక్రాన్ని నిర్వహించడంతోపాటు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సాయపడుతుంది. పునరుత్పత్తి ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది.అరటిపండులో ఐరన్ అధికంగా లభిస్తుంది. రక్తహీనతను నివారించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది. రక్తహీనతతో బాధపడేవారు.. అరటి పువ్వును క్రమంతప్పకుండా తినాలి. ఒత్తిడిని నివారించడంలోనూ అరటి పువ్వు అద్భుతమే చేస్తుంది. ఇందులో మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు, యాంటి డిప్రెసెంట్ అంశాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సాయమందిస్తాయి. మానసిక స్థితిని మెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తాయి. అరటి పువ్వును ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. టైప్-2 డయాబెటిస్ రోగులకు.. ఈ పువ్వు దివ్యౌషధమే. అరటి పువ్వును క్రమంతప్పకుండా తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి. అరటి పువ్వుల్లోని యాంటి



ఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌ను నియంత్రిస్తాయి. అంతేకాకుండా, ఇందులో లభించే విటమిన్ సి.. తెల్లరక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చి.. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. అరటి పువ్వులో లభించే పొటాషియం.. శరీరంలో సోడియం స్థాయులను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. గుండెపై ఒత్తిడిని నివారించడంతోపాటు అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు.. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకోవాలి. తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల.. ఆకలిని నియంత్రణలో ఉంటుంది.జీర్ణ సమస్యలను తగ్గించడంలో అరటి పువ్వు ముందుంటుంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లాంటి సమస్యలు వేధిస్తుంటే.. అరటి పువ్వును క్రమంతప్పకుండా తీసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది.

# అందరి సహకారంతోనే వినాయక నిమజ్జనం విజయవంతం : మున్సిపల్ చైర్మన్





టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని గోదావరి నదిలో బుధవారం భారీగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరిగింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో నిమజ్జన కార్యక్రమానికి భారీగా భక్తులు, ప్రజలు తరలివచ్చిన నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

వర్షం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులు, ప్రజల కోసం వైద్య సహాయం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్,మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు చైర్మన్ వివరించారు.

అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు గోదావరిలో చేపలు పట్టే మత్స్యకారులు గజ ఈతగాలు సమన్వయంతో పనిచేయడంతో వర్షంలో సైతం గణేశుని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా ముగిసిందని తెలిపారు.అలాగే గురువారం కూడా గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా భక్తులు, ప్రజలు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు , కసబోయిన సురేష్ ఆర్డీవో, మహమ్మద్ ఆరీఫొద్దీన్,ఎమ్మార్వో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దే స్వామి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సందీప్ కుమార్, గౌతమేశ్వర టెంపుల్ చైర్మన్ గుండా రాజు, మరియు గజ ఈతగాల బృందం పలువురు నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మీసేవా కేంద్రాల్లో స్కాలర్షిప్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ డా కే వేంకయ్య



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరంలో చదువుతున్న అర్హత గల విద్యార్థులు స్కాలర్షిప్ మంజూరు కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య గురువారం విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు కళాశాలలో బీ.ఏ మరియు బీ కాం సి ఏ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అందుకోసం ఆదాయ ధృవీకరణ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా పుస్తకం 10 వ తరగతి ఇంటర్మీడియట్ మార్కుల జాబితాలు కులము లోకల్ ఏరియా లేదా గ్యాప్ బోనాఫైడ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తదితర ధృవీకరణ పత్రాలను మీ సేవా కేంద్రానికి వెళ్ళి, ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ విద్యా సంవత్సరం నుంచి ఫ్రెష్ మరియు రెన్యువల్ విద్యార్థులకు నేరుగాహొహొస్కాలర్షిప్ కు సంబంధించిన నగదును వారి వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ప్రిన్సిపాల్ గుర్తు చేశారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొంటూ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసిన తర్వాత 2 సీట్ల జిరాక్స్ కాపీలనుహొహొకళాశాల కార్యాలయంలో సమర్పించాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఇతర సమాచారం కోసం కళాశాలహొహొకార్యాలయంలో పని వేళలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్హొహొడాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం : సర్పంచ్ కిషన్ గౌడ్



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభించారు. మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామ సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. అందుకోసం గ్రామంలో రహదారుల వెంబడి, స్మశాన వాటిక వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే ప్రయత్నంలో భాగంగా గురువారం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి ,పాలకవర్గ సభ్యులు జెడి ముత్యం, చిన్న రాజన్న, ఆర్మూరు శ్రీనివాస్, హనుమంతు, గున్నాల శ్రీనివాస్ ,గుర్రం నరసయ్య, లింగారెడ్డి, కార్యదర్శి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ నాయకుని తండ్రి ప్రథమ వర్ధంతికి పలువురు నాయకులు ఘనంగా నివాళులు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా టీబీజీకేస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, తండ్రి కీ.శే. మేడిపల్లి పాపయ్య ప్రథమ సంవత్సరికం కార్యక్రమం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రామన్నపల్లె 3,వ వార్డులో, ఘనంగా మేడిపల్లి సంపత్ సొంత గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ సెంట్రల్ ఏరియా నాయకులు హాజరై, మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు ప్రార్థించారు.



# కళాసమితి స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో ఉన్న అంబేద్కర్ మహాశయుని విగ్రహానికి గురువారం మెటుపల్లి డివిజన్ సాధన సమితిహొహొజగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదికహొహొలలిత కళా సమితి మెటుపల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సంయుక్తంగా కళా సమితి స్థలాన్ని కబ్జాకు నుండి కాపాడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు అనంతరం డివిజన్ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్య నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయా అందుకో మా వందనాలు. బోధించు సమీకరించి పోరాడు అనే నీవిచ్చిన నినాదాన్ని తీసుకుని శాంతియుతంగా మెటుపల్లి కళా వైభవ వారసత్వ సంపద అయిన లలిత కళాసమితి యొక్క స్థలం మీద ల్యాండ్ గ్రాబింగ్ బకాసురుల ఆక్రమణదారులు దుర్మార్గులు దుష్ట రాక్షస రాజకీయ దాదుల వ్యతిరేఖంగా శాంతియుతంగా పోరాడుతున్న మాకు మీ దీవెనలందించి మున్సిపల్ మొదలగు సంబంధిత అధికారులకు మీరిచ్చిన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలు, బాధ్యతలను



ఏ దృష్ట దుర్బుద్ధి నాయకుల ఒత్తిడులకు తాకట్టు పెట్టకుండా అక్రమంగా నిర్మించిన వాటినిహొహొతొలగించి కళా సమితి స్థలాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సాధన సమితి అధ్యక్షులు తోకల సత్యనారాయణ బర్ల సాయన్న నాంపల్లి గట్టయ్య నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి కొండ్లేపు శ్రీనివాస్ కలిగోట లక్ష్మణ్ సంకు అశోక్ శేఖర్ లింగం లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య డి ఎల్ ఎన్ వర్మ, నాగభూషణ్ నారాయణ. క్రాంతి కుమార్ విక్కి, రవిహొహొకవులు కళాకారులు పాల్గొనారు.

# భారీ గణనాథుని దర్శించుకున్న రిటైర్మెంట్ కార్మిక సంఘం నాయకులు



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం కేంద్రంలో మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుని విగ్రహాన్ని గురువారం నిమజ్జనం చేసే ముందు మందమర్రి డివిజన్లో పని చేసి రిటైర్ అయిన కార్మికులు ఘనంగా పూజలు చేశారు. మందమర్రి డివిజన్ లో గనులలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులు కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో వినాయకుని విగ్రహం వద్దకు చేరుకొని పూజా కార్యక్రమం చేసి వినాయకుడిని పూజలు చేశారు.సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్, మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికులం అందరం కలిసి వినాయకునికి పూజలు చేయడం చాలా సంతోషమని ఆ వినాయకుని ఆశీస్సులతో అందరి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన దేవుని మొక్కుకున్నారు. వినాయకుని దర్శించుకున్న వారిలో నెల్లి వీరన్న, జక్కం రాజన్న,దాసరి ఎల్లరం, ఆర్. వెంకన్న, మేకల కనకయ్య,సూరి,దొంతుల రాజన్న,గోపాల్ పుప్పాల రవి,భీమారి పోషన్న టీ స్టాల్ వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనం ప్రశాంతతో ముగిసి నందుకు ధన్యవాదాలు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి గురువారం జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ ఆదేశాలతో వారి సూచనల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని ఆరపేట వట్టి వాగు వద్ద గణపతి నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో ముగిసినందున ఇందుకు సహకరించిన ఆర్డిఓ కి డీఎస్పీ కి ఎమ్మార్వో సిఐ మరియు ఎస్ఐ కి మరియు మున్సిపల్ అన్ని శాఖల వారికి పోలీస్ డిపార్ట్మెంట్ కు ఫైర్ డిపార్ట్మెంట్ కు ఫిషర్ డిపార్ట్మెంట్ కు ఎస్సారెస్పీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి విద్యుత్ శాఖకు వైద్య శాఖ కు మరియు పట్టణ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ పర్యావరణ హితమునకు మట్టి గణపతి విగ్రహాలు వినియోగించాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు..

# రిచ్ లుక్స్ కిడ్స్ మెన్స్ వేర్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ బిల్ల హరీష్ నూతనంగా ఏర్పాటు చేసిన "రిచ్ లుక్స్ కిడ్స్ మెన్స్ వేర్" షాప్ గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాప్‌ను ప్రారంభించి, నిర్వాహకులు శ్రీ బిల్ల హరీష్ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం అభివృద్ధి చెందుతూ మంచి పేరు సంపాదించాలని, వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కమాన్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో అందర్నీ పలకరించి వారితో ఫోటో దిగారు



# పోతంగల్ గ్రామంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఎంపీడీవో చందర్ నాయక్..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

పోతంగల్ మండల కేంద్రంలో గురువారం రోజున గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పెన్షన్ పథకం నూతన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన (వెరిఫికేషన్) కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) చందర్ నాయక్ స్వయంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర వర్గాల వారికి ఎటువంటి సాంకేతిక సమస్యలు లేకుండా పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దరఖాస్తుదారుల వయస్సు ధ్రువీకరణ, ఆధార్, రేషన్ కార్డు వార్షిక ఆదాయ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని,



పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు అర్హత కలిగిన లబ్ధిదారులు ఎవరూ జాబితా నుంచి తప్పిపోకుండా క్షేత్రస్థాయి రికార్డులను పక్కాగా నమోదు చేయాలని, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ , స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమండ్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరవెల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

రేవంత్ రెడ్డి గారి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఈరోజు పెగడపల్లి మండలంలోని ఆరవెల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఉప్పులంచ భవాని లక్ష్మణ్ తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులో పంపిణి చేసినా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్.. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పేదలకు నిరంతరం రేషన్ కార్డులు మంజూరు చేస్తూ పేద వర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు అలాగేభారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో మాత్రమే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని అలాగే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు సౌకార్యం ఇస్తూ పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం అని అన్నారు..

దసరా పండుగ లోపు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో నిరుపేదలను



గుర్తించి రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేపిస్తామని పింఛన్ మంజూరి కోసం ఆర్జీలు పెట్టుకున్న వారందరిని వారి వారి ఇళ్ల దగ్గరికి వెళ్లి అర్హులను అధికారులు గుర్తిస్తున్నారని త్వరలోనే వారందరికీ పెన్షన్ మంజూరు చేపిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి మండల నాయకులు చెట్ల కిషన్ ఆర్ఐ జమున పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ జిపిఓ గంగయ్య స్థానిక నాయకులు పన్నాటి నవీన్ రాయమల్లు నరసయ్య రాయనర్సు,కట్ల మల్లేశం లబ్ధిదారులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com